# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనం ఘనంగా స్వాతంత్ర దినోత్సవం



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో గురువారం ఎమ్మార్పీఎస్ పట్టణ కమిటీ బాధ్యులు పసుల వేణు మాదిగ అధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ పాల్గొని జాతీయ జెండాను ఎగరవేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఆంగ్లేయుల అరాచక బానిస పాలన నుండి దేశాన్ని విముక్తి చేయడం కోసం, దేశ స్వతంత్ర సమరయోధులు అనేక పోరాటాలు చేసి కొంతమంది తమ ప్రాణాలను సైతం దేశం కోసం త్రుణప్రాయంగా వదిలి బ్రిటిష్ వారి చెరలో నుండి దేశానికి విముక్తి కల్పించారని అన్నారు. స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా ఈ దేశంలో సాంఘిక అసమానతలు, సమాజంలో వివక్ష నేటికీ ఎదుర్కొంటున్నటువంటి వర్గాల పట్ల కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా దృష్టి పెట్టి వాటిని రూపుమాపినప్పుడే దేశ ప్రజలందరూ సంపూర్ణ విముక్తి చెంది స్వతంత్రులు అవుతారనితెలుపుతూ ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. రిజర్వేషన్ల కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 30సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తే దాని ఫలితంగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆగస్టు 1న రిజర్వేషన్లు అణగారిన పేద వర్గాలకు అందరికీ సమానంగా అందాల్సిందే అని స్పష్టత ఇచ్చిందని,ఎస్సీ వర్గీకరణ చేసుకునే అధికారాన్ని రాష్ట్రాలకు కల్పించిందని తెలిపారు. మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో సమాజం పట్ల బాధ్యతమైన ఆలోచనతో దండోరా నడిపిన పోరాట ఫలితంగా ఎన్నో సమస్యలు పరిష్కారం అయ్యాయని అన్నారు. ఈ స్వతంత్ర కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గైక్వాడ్ సూర్యకాంత్ మాదిగ, సీనియర్ నాయకులు ఇండ్ల ఎల్లన్న మాదిగ, ఆరేపల్లి గణేష్ మాదిగ. పోతరాజు శ్రీకాంత్ మాదిగ ,సూర్యవంశీ అర్జున్ రెంజర్ల, రాజు డి కె మధుకర్, కాంబ్లె శ్రీను, మోరే దీపక్, తారుడి హన్మంతు, సాకిపెల్లి దేవన్న ప్రశాంత్ మాదిగ విద్యార్థి సంఘ నాయకులు. ప్రణయ్ ,సుశాంత్, ఆదిత్య, వాసన్, నిశాంత్ గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఊరూరా జెండా పండుగ



ఇచ్చోడ మండల కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాతో చిన్నారి

78వ స్వాతంత్ర్య దేశవ్యాప్తంగా గురువారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలతోపాటు వాడవాడలా మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. విద్యాలయాల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జాతీయ నినాదాలతో వీధులన్నీ మార్మోగాయి. పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. జండా ఊంచా రహే హమారా.. అని నినాదాలు మార్మోగాయి.

– వాస్తవ నేస్తం,నెట్ వర్క్



నేరడిగొండ మండలంలో మువ్వన్నెల జెండాతో చిన్నారి





బజార్హత్నూర్ మండలంలోని భుతాయి గ్రామ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



భీంపూర్ మండలంలో జాతీయ జెండాను ఎగరవేస్తున్న అధికారులు



ఇచ్చోడ మండల కేంద్రంలోని శ్యాంధోమ్ స్కూల్లో విద్యార్థుల ప్రదర్శన



గుడిహత్నూర్ మండల కేంద్రంలో విద్యార్థుల ప్రదర్శన



ఇచ్చోడ మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయం వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మైనార్టీ నాయకులు, యువకులు



ఇచ్చోడా మండల కేంద్రంలో మైనారిటీ యువకుల తిరంగా ర్యాలీ



ఇచ్చోడ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న యువకులు



స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటుతున్న ఇచ్చోడ ఎస్సీ కాలనీ నాయకులు, యువకులు



ఇచ్చోడ మండల కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రగతి పాఠశాల విద్యార్థుల ప్రదర్శన



నేరడిగొండ మండల తహసిల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో అమన్ ఫౌండేషన్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో స్కాలర్షిప్ అందజేత



**వాస్తవ నేస్తం,కోటగిరి:** పోతంగల్ మండల కేంద్రంలోని కల్లూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదివె ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అంబేత్కర్ కెనరా విద్య జ్యోతీ స్కేలర్షిప్ ప్రోగ్రామ్ లో భాగంగా 5వ తరగతి నుండి 7 వ తరగతి చెదివే విద్యార్థులకు రూ. 3 వేలు, 8వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకి రూ. 5 వేలు అందజేశారు. స్కాలర్ షిప్ ప్రతి నెల వారి వారి బ్యాంకు అకౌంట్ లో జమా చేయపడతాయని కెనరా బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ఉత్తమ ప్రతిభ కనబరచాలన్నారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్,ఉమేష్,పాఠశాల ఉపాధ్యాయులు,వీడిసి చైర్మన్ మక్కాయ,సెక్రెటరీ ప్రతాప్,గ్రామ పెద్దలు,యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్కూల్ విద్యార్థులకు స్టీల్ ప్లేట్ ల పంపిణి



**వాస్తవ నేస్తం,కోటగిరి:** స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పోతంగల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ పిల్లలకు మధ్యాహ్నం భోజన నిమిత్తం 80 స్టీల్ ప్లేట్ లను పంచరెడ్డి అనిల్, శ్రీ పాథ్ అప్పా, సుదం నవీన్, సితాలే రమేష్ లు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి తమ తల్లిదండ్రుల పేరును నిలబెట్టాలన్నారు. ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు ప్రైమరీ స్కూల్లో పునాది లాంటివని అన్నారు. అనంతరం వారిని ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కణితి లక్ష్మణరావు వర్ధంతి





**వాస్తవ నేస్తం,గూడిహత్నూర్:** మండల కేంద్రంలోని ఆదివాసి సేన క్యాంపు కార్యాలయంలో ఆదివాసి సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కణితి లక్ష్మణరావు 3వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించి ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సేన నాయకులు మాట్లాడుతూ ఆదివాసి సమాజం నాటి తరం బిర్సముండా,కొమరం భీమ్ రాంజీ గోండు, సోయం గంగులు, అల్లూరి, మన్రి కామయ్య, , గంటన్నదొర స్ఫూర్తితో మరిన్ని ఆదివాసి పోరాటాలు నిర్వహించాలని అందుకు నేటితరం ఆదివాసి నాయకుడు కణితి లక్ష్మణరావు అని ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి తెలిపారు.గురువారం నాడు కణితి లక్ష్మణరావు వర్ధంతి సభను పుర్సకరి%శీ%చకొని వారు మాట్లాడుతూ.. జల్.జమిన్. జంగిల్ కోసం పోరాటాలు చేయాలన్నారు. ఆదివాసీసమాజం అనేక సమస్య లతో ఇబ్బంది పడుతుందని.. విద్య, వైద్యం, ఉపాధి, మౌళిక సౌకర్యాలుఅందని ద్రాక్షగా మిగిలాయి అన్నారు. కణితి లక్ష్మణరావు అంటే ఉద్యమజండా ..స్వాతంత్ర్య పిపాసీ .. ఆదివాసి సమాజచైతన్య కెరటం. న్యాయ మార్గదర్శి అన్నారు.. ఆగస్టు 15 న స్వాతంత్ర దినోత్సవం తో పాటు ఆదివాసి స్వయంపాలన ఆత్మ గౌరవ దినోత్సవ జరపాలని పిలుపు నిచ్చారు.ఈ సమావేశం ఆదివాసి సేన ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాయిసిడం జంగు పటేల్, నాయకులు సేడ్మకి భీంరావ్, ఉయిక శ్యాంరావు, కుంరం చత్రుఘన్, కుంరం రాందాస్, వేడ్మ చంపత్ రావు,తోడషం భూమ పటేల్,అత్రం రాము, తోడషం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## గోల్కొండ కోటలో దుమ్మురేపిన డైరెక్టర్ కాత్లే శ్రీధర్ బృందం



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** ఇచ్చోడ మండల పరిధిలోని దుబార్ పేట్ గ్రామానికి చెందిన ఆదివాసి సకల కళ సంక్షేమ సంఘం కళాకారులు స్వాతంత్ర వేడుకలలో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో గోల్కొండ కోటలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్, ప్రముఖ ఆదివాసి కళాకారుడు కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ.. గోల్కొండ కోటలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని తమ నృత్యాలైన డెంసా కొమ్ము కోయ ప్రదర్శనలతో అలరించి పెద్దల మననలు ప్రశంసలు పొందామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణ అంటేనే సకల కళల ఖజానా అంటూ, స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా స్వాతంత్ర వేడుకలలో ఆదివాసి గిరిజన నృత్యాల కళాకారులు వచ్చి నృత్యం చేసి గోల్కొండ కోటలో దుమ్మురేపారని ఈ కళారూపాలకి సారాధ్యం వహిస్తున్న కాత్లే శ్రీధర్ తమ్ముడికి ప్రత్యేక శుభాకాంక్షలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాస సకల కళా సంక్షేమ సంఘం కార్యదర్శి ఆనంద్, గంగారం, నితీష్, రాము, కళాకారిణిలు సుజాత, అనసూయ, జల్కర్ దేవి, లక్ష్మి, వనిత, పద్మ, సరస్వతి, తులసి, లలిత, జ్యోతిలక్ష్మి, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పోలీస్ సేవ ప్రశంస పత్రం అందుకున్న ఏఎస్సై రాథోడ్ బలిరాం



**వాస్తవ నేస్తం,గుడిహత్నూర్:** విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనుపరిచినందుకు గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్లో నిధులు నిర్వహిస్తున్న ఏఎస్సై రాథోడ్ బలిరాం కు గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్రం దినోత్సవం వేడుకలలో జిల్లా ఎస్పీ గౌస్ ఆలం చేతుల మీదుగా ఉత్తమ పోలీస్ సేవా ప్రశంస పత్రంతో పాటు, 20వేల నగదు బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ అయనను పోలీస్ సిబ్బంది అభినందించారు.

## జిన్నారంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



వాస్తవ నేస్తం,జిన్నారం: సంగారెడ్డి జిల్లాజిన్నారం మండల పరిధిలోని 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జెండా ఎగరవేయడం జరిగింది. కావున గ్రామంలోవివిధ విశ్వకర్మ సంఘంనాయకులు అంబేద్కర్ కు నివాళులర్పించి జెండా ఎగురవేశారు. గ్రామంలోప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ కార్యాలయాల్లో జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పరిశుద్ధ హై స్కూల్ హెచ్ఎం వృద్ధుల అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్ మాజీ ఎంపీటీసీలావణ్య నరేష్యాత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎనగండ్ల నరేందర్ జిన్నారం మండల సోషల్ మీడియా అధ్యక్షులువిష్ణుమూర్తి చారి పుట్టి సురేష్ అంబటి కృష్ణ రొయ్యపల్లి రవి ఎండి సాజిద్ భాష హై స్కూల్ చైర్మన్ భాస్కర్ గొర్ల శ్రీశైలం యాదవ్ పొట్టి శ్రీనివాస్ యువకులు పాఠశాల సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు






**వాస్తవ నేస్తం,గుడిహత్నూర్:** స్వాతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకోని గురువారం మండలంలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో ఘనంగా జరుపుకున్నారు. తాహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కవిత రెడ్డి, పోలీస్ స్టేషన్ ఎస్సై సయ్యద్ ఇమ్రాన్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారిని సునీత, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్యాంసుందర్, తోషం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గోపాల్ సింగ్ తిలావత్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల గుడిహత్నూర్ ప్రధానోపాధ్యాయులు దేవదాస్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో రేవతి, తోషం ఆశ్రమ బాలుర పాఠశాలలో హెచ్ఎం ఎన్ గంగారం ప్రాథమిక సహకార సంఘ కార్యాలయంలో సంజీవ్ ముండే బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ సర్పంచ్ సునీత,మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శి లు జెండాను ఎగరవేశారు.

**అలరించిన సంస్కృతి కార్యక్రమాలు..**

గుడిహత్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశా లలో పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులు దేశభక్తి జానపద గీతాలపై చేసిన నృత్యాలు ఆలరించాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహమ్మద్ అబ్దుల్ హై, ఎంపిఓ దిలీప్ కుమార్, ఏపీవో శ్యాముల్, మాజీ జెడ్పిటిసి పతంగే బ్రహ్మానంద్, మాజీ వైస్ ఎంపీపీ భరత్, తోషం మాజీ ఎంపీటీసీ సాగీరా?న్, నాయకులు అంకత రవి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బజార్ హత్నూర్ మండలంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు






**వాస్తవ నేస్తం,బజార్ హత్నూర్:** మండలం లోని వివిధ గ్రామాలలో గురువారం 78 వ స్వతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుకొన్నారు. ఆయా గ్రామాల్లోని పాఠశాలల విద్యార్థులు ప్రభాత బేరి మరోగించి జాతీయ గీతాలు, నినాదలు చేస్తూ వీదుల గుండా ఊరేగింపుగా శోభా యాత్ర చేశారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాలను చేత పట్టుకొని జై జవాన్, జై కిషన్ అని జేజేలు పలికారు. జాతీయ నేతలను తలచుకొని వారికి వందన సమర్పణలు చేశారు. పలు పాఠశాలల చిన్నారులతో సా%శీ%స్కృతిక కార్యక్రమాలు చేయించారు. పిల్లలు పాడిన జాతీయ గీతాలు,పాటలు, నృత్యంలు పలువురిని అలరింప చేశాయి. మండల కేంద్రం లోని ప్రభుత్వ కార్యాలయాలు అయిన ఎంపీడీఓ, తహసీల్, లైబ్రరి, పోలీస్ స్టేషన్, పంచాయతీ కార్యాలయంలో సంబంధిత అధికారులు జాతీయ జెండాలు ఎగుర వేసి జెండా పండుగను జరిపారు. మాడల్ పాఠశాల, ఆశ్రమ పాఠశాల, ప్రభుత్వ కళాశాల, పోస్టుమెట్రిక్ హాస్టల్, గ్రామీణ బ్యాంక్, పిఏసీఎస్ కార్యాలయాల్లో అంగన్వాడీ కేంద్రం లలో స్వాతంత్ర వేడుకలు నిర్వహించి ఈ సందర్భంగా విద్యార్థులకు నిరహించిన ఆట, పాటలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. వేడుకలకు హాజరు అయిన పెద్దలకు, పిల్లలకు తదితరులకు తీపిపదార్థాలు, తేనిటీ విందు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఒకరికొకరు 78 వ స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలుపుకొని ఆనందం వ్యక్తపర్చారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ తదితర పార్టీల వారు పార్టీ కార్యాలయంల వద్ద స్వాతంత్ర వేడుకలు నిర్వహించి స్వీట్లు పంచి పెట్టారు.ఆనంతరం కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ తదితర పార్టీల నాయకులు మండలం లోని వివిధ చోట్ల జరిగిన స్వతంత్ర వేడుకలకు హాజరైన సంతోషం పంచుకొన్నారు.

## రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



**వాస్తవ నేస్తం,బజార్ హత్నూర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల భాగంగా సీఎం రేవంత్ రెడ్డి 2 లక్షల రైతుల స్వల్ప కాలిక ఋణం మాఫీ చేసిన మేరకు ముఖ్యమంత్రి చిత్ర పటానికి మండలం కాంగ్రెస్ కార్యకర్తలు ఒక వ్యవసాయ క్షేత్రంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జడ్పీటీసీ మల్లెపూల నర్సయ్య, మండల అధ్యక్షుడు కాంగ్రెస్ అధ్యక్షులు పాండురంగ్,ఏ ఎం సీ డైరెక్టర్ పోరెడ్డి నారాయణ,కాంగ్రెస్ కార్యకర్తలు విఠల్, రమణ, రాజు,కిషన్,పాండు,మహబూబ్ పాషా,రామకృష్ణ నరేష్,దయానంద్,నామ్దేవ్,పలువురు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**– ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ**



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** జిల్లా పోలీస్ పరెడ్ గ్రౌండ్'లో 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు అహ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా పాలనాధికారి రాజర్షి షా, జిల్లా ఎస్పి గౌస్ ఆలం లతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జిల్లా ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి పరిష్కరిస్తున్నదని, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలమేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచే అమలు చేయడం ప్రారంభించిందని, ఇందిరమ్మ గ్రామసభలు నిర్వహించి ప్రజల్ నుండి దరఖాస్తులు స్వీకరించి పథకాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. వివిధ పాఠశాల నుండి విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తిని పెంపొందించే సంస్కృత కార్యక్రమాలను తిలకించి చక్కని ప్రదర్శన గావించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. వివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేశారు. వివిధ శాఖల అధికారులు ఏర్పాటు చేసిన స్టాల్స్ తిలకించారు.

## స్వాతంత్ర దినోత్సవ సంబరాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**వాస్తవ నేస్తం,బొల్లారం:** 78'వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వార్డులలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ సంబరాల్లో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి రాష్ట్ర కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల ప్రాణ త్యాగంతో దేశానికి ఆగస్టు 15'న స్వాతంత్రం సిద్ధించింది అని అన్నారు. వారి పోరాటాలను స్మరించుకోవాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నీహారిక, గోపాలమ్మ, రాధా, చంద్రయ్య, కోప్షన్ సభ్యులు రహేనా బేగం, మునీర్, స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, రమణయ్య, రాజ్ గోపాల్, చంద్రారెడ్డి, చక్రపాణి, వెంకటయ్య, దిననాథ్, నర్సింహా రాజు, జె.జె సింగ్, రాజారామ్, లక్కన్, శ్రీను, భాస్కర్, శంకర్, వెంకటేష్, దిగంబర్, బషీర్, యువజన నాయకులు ఇమ్రాన్, ఆటో యూనియిన్ నాయకులు, సిద్ధి వినాయక కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరు పట్టణంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** పటాన్ చెరు పట్టణంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. మాజీ జడ్పీటీసీ, సీనియర్ నాయకులు మాదిరి జైపాల్ తో కలసి ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్, బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్, పట్టణంలోని జీహెచ్ఎంసీ ఆఫీస్, చైతన్య నగర్, ముదిరాజ్ భవన్, వ్యాయామశాల, అంబేద్కర్ విగ్రహం, మండలం కార్యాలయాల ప్రాంగణం, ఎండిఆర్ ఫౌండేషన్ కార్యాలయం, లయన్స్ క్లబ్, లేబర్ అడ్డా, వివేకానంద స్టేడియం, ఆల్విన్ కాలనీలో తదితర చోట్ల నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఈ ఉత్సవాల్లో పట్టణ ప్రముఖులు, సీనియర్ నాయకులు, యువతీ యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కంకర క్రషర్ పనులు నిలిపివేయాలని గ్రామస్తుల ఆందోళన



**వాస్తవ నేస్తం,జిన్నారం:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఎగురవేసి నూతనంగా ఏర్పాటు చేస్తున్న కంకర క్రషర్ పనులు నిలిపివేయాలని రోడ్డుపై బైఠాయించి గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన మా గ్రామానికి ఇంకా రాలేదని చెరువు కుంటలను పాడిపంటలను ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇచ్చిన అనుమతులను రద్దు చేసి గ్రామాన్ని రక్షించినప్పుడే నిజమైన స్వాతంత్రం వచ్చినట్టు అని అన్నారు. మా గ్రామం భారత దేశంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్నదా లేదా మా గోడును ఎందుకు పట్టించుకుంటలేరు అని తీవ్రంగా మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే అనుమతులు రద్దు చేయాలని లేనియెడల ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.

## ప్రశంసా పత్రాన్ని అందుకున్న మండల వ్యవసాయాధికారి



**వాస్తవ నేస్తం,భీంపూర్:** తన విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన తాంసి, భీంపూర్ మండలాల వ్యవసాయ అధికారి అసూరి రవీందర్ కు గురువారం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ,ఎస్సి, బీసీ,మైనార్టీ ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ చేతులు మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ప్రశంస పత్రం అనుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను మండల ప్రజలు నాయకులు అధికారులు అభినందనలు తెలిపారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com